APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 12-11-2024 | సంపుటి : 15 | సంచిక : 128 | పేజీలు : 12 | వెల : 5/-



విజయపథంలో సాగాలి 2లో



మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళులు 2లో

# సీఎం ఇలాఖాలో ఉద్రిక్తత

## కలెక్టర్‌పైనే జనం తిరుగుబాటు

- దూద్యాల మండలం లగచర్లలో అధికారులపైకి రాళ్లు
- రాళ్లు, కర్రలతో దాడి - మూడు కార్లు ధ్వంసం
- ఫార్మాసంస్థ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణకు యత్నం

నాపై ఎలాంటి దాడి జరగలేదు


కలెక్టర్ ప్రతీక్ జైన్ 2లో





బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :
సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వికారాబాద్ జిల్లా దూద్యాల మండలం లగచర్లలో అధికారులపై స్థానికులు రాళ్లు రువ్విన సంఘటన కలకలం రేపింది. ఫార్మా కంపెనీల ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం కలక్టర్ ప్రతిక్ జైన్, ఇతర అధికారులు వచ్చారు. అయితే వారిపై జనం తిరగబడ్డారు. పిడిగుద్దులు, కర్రలతో చితకబాదారు. కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డిపై దాడి చేశారు. కలక్టర్ సహా ఇతర అధికారులకు చెందిన మూడు వాహనాలు ధ్వంసం అయ్యాయి. కలక్టర్,ఎంఆర్ ఓలను ప్రజలు పరుగెత్తించి, పరుగెత్తించి కొట్టినట్లు తెలుస్తోంది. రాళ్లు, కర్రలతో దాడి చేయడంతో 3 కార్లు ధ్వంసం అయ్యాయి. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సిఉంది. రైతులు ఆహ్వానిస్తేనే అక్కడికి వెళ్లామని తహశీల్దార్ విజయ్ కుమార్ ఆర్టీవీకి చెప్పారు. కొందరు తప్పుడు ప్రచారం చేయడంతోనే ఈ దాడి

మిగతా 2వ పేజీలో...



## సీఎంకు సర్వే షాక్!

- ములుగు జిల్లా ఓ గ్రామంలో సర్వే బహిష్కరణ
- అభివృద్ధి పనులు చేపట్టలేదని గ్రామస్తులు ఆగ్రహం
- నిర్మల్ జిల్లాలో సైతం సర్వేకు దూరంగా జనం
- ఇథనాల్ ఫ్యాక్టరీ ఎత్తివేయాలని ప్రజల డిమాండ్
- గ్రామ సరిహద్దుల కోసం రాజన్న సిరిసిల్ల జిల్లాలో సర్వే బహిష్కరణ
- హైదరబాద్ నగరంలోనూ సర్వేలో ఎన్యుమరేటర్లకు ఎన్నో అవస్థలు

2లో

- రేవంత్‌కు బిగ్ షాక్?
- అమృత్ టెండర్ల అవకతవకలు
- రేవంత్‌పై కేటీఆర్ ఫిర్యాదు
- కేంద్రం స్పందనపై ఆసక్తి
- ఫార్ములా-ఈ రేసు అవకతవకలపై కేటీఆర్ అరెస్ట్ అంటూ ప్రచారం




## హుటాహుటిన ఢిల్లీకి కేటీఆర్!

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హుటాహుటిన ఢిల్లీ వెళ్లారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను కలవడానికి కేటీఆర్ ఢిల్లీ వెళ్లినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**అమృత్ టెండర్ల అవకతవకలు**

అమృత్ టెండర్ల విషయంలో జరిగిన అవకతవకలపై కేటీఆర్ ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది. రూ. 8,888 కోట్ల విలువైన టెండర్లను సీఎం రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డికిఅక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ గతంలో ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఫిర్యాదు చేయడానికి కేంద్ర మంత్రి అపాయిట్మెంట్ అడిగినట్లు తెలుస్తోంది. అపాయిట్మెంట్ లభించడంతో హుటాహుటిన ఢిల్లీకి వెళ్లినట్లు సమాచారం.

**కేటీఆర్ అరెస్ట్ అంటూ ప్రచారం**

కేటీఆర్ పురపాలక మంత్రి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ లో నిర్వహించిన ఫార్ములా–ఈ రేసులో అవకతవకలు జరిగాయన్న అంశంపై తెలంగాణ ఏసీబీ రంగంలోకి దిగింది. ఇందులో కేటీఆర్ ను విచారించడానికి గవర్నర్ ను అనుమతి కోరింది తెలంగాణ సర్కార్. గవర్నర్ అనుమతి ఇచ్చిన తర్వాత కేటీఆర్ ను విచారణ చేసేందుకు సిద్ధం అవుతోంది ఏసీబీ. అనంతరం ఆయపై ఎఫ్ఐఆర్ ను సైతం నమోదు చేసే అవకాశం ఉంది. మరో వైపు కేటీఆర్ అరెస్ట్ అవుతారన్న ప్రచారం సైతం జోరుగా సాగుతోంది. కీలక మంత్రిగా ఉన్న పొంగులేటి ఈ అంశంపై నిత్యం లీకులు ఇస్తూ వస్తున్నారు. కేటీఆర్, కేసీఆర్ ను టార్గెట్ చేస్తూ బాంబులు పేలబోతున్నాయంటూ వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారు. కేటీఆర్ సైతం తాను సిద్ధమంటూ ప్రకటనలు

మిగతా 2వ పేజీలో...



## పవర్‌లోకి రావడంలో మైనార్టీలు కీలకం

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- రాహుల్ గాంధీని ప్రధానిగా చూసేవరకు విశ్రమించొద్దు
- మతం పేరుతో మోడీ ప్రజల మధ్య చిచ్చు
- మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంకులా చూడటం లేదు

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :
హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన జాతీయ విద్య దినోత్సవంలో పాల్గొన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు రేవంత్. రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పవర్ లోకి రావడంలో మైనార్టీలు కీలక పాత్ర పోషించారని అన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం శ్రమిస్తోందన్నారు రేవంత్. దేశంలో రెండే పరివార్‌లున్నాయని ఒకటి మోడీ పరివార్, మరొకటి గాంధీపరివార్ అని అన్నారు.

**గతంలో ఎన్నడూ లేనంతగా...**

గతంలో ఎన్నడూ లేని విధంగా మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, మైనార్టీలను కుటుంబంగా భావిస్తున్నామని అన్నారు. మైనార్టీలు అప్పుడప్పుడు కాంగ్రెస్ పై అలక వహిస్తుంటారు. కానీ అవసరమైనప్పుడు కాంగ్రెస్ కు అండగా ఉంటారని అన్నారు. దేశంలో మోడీ పరివార్, గాంధీ పరివార్ మాత్రమే ఉన్నాయని, దేశాన్ని విభజించేందుకు మోడీ పరివార్

మిగతా 2వ పేజీలో...

## కేసీఆర్ ఇప్పుడైనా మాట నిలబెట్టుకుంటారా?

- మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ కాబోతున్నారా?
- జనవరి నుంచి కేసీఆర్ రంగంలోకి దిగబోతున్నారా!
- అవుననే సమాధానంతో బీఆర్ఎస్ కార్యకర్తల్లో ఆనందం
- ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేసేందుకు మాత్రమే!
- రౌడీ పంచాయితీ చేయడానికి కాదని కాంగ్రెస్‌పై కేసీఆర్ ఘాటు విమర్శ

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :
మాజీ సీఎం,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ కాబోతున్నారా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయనఇచ్చిన గడువు పూర్తయిందా వచ్చే ఏడాది జనవరి నుంచి కేసీఆర్ రంగంలోకి దిగబోతున్నారా! అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల కేసీఆర్‌ను కలిసి బీఆర్ఎస్ నేతలకు ఆయన ఇదే విషయాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మనం ఇచ్చిన గడువు పూర్తయింది. ప్రజలకు మేలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. వచ్చే ఏడాది జనవరి నుంచి కేసీఆర్ రాజకీయ వ్యూహం ఎలా ఉంటుందో మరోసారి తెలంగాణ ప్రజలు చూడబోతున్నారని కేసీఆర్ పేర్కొన్నారు. దీంతో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. అయితే, కొందరు బీఆర్ఎస్ నేతలు మాత్రం కేసీఆర్ తీరుపై అసహనంవ్యక్తం చేస్తున్నారు. అధికారం కోల్పోయిన నాటినుంచి ఫాం హౌస్‌కే పరిమితమైన కేసీఆర్ పలు సందర్భాల్లో ఇక నుంచి పాలిటిక్స్ లో యాక్టివ్ అవుతానని పలుమార్లు చెప్పారు. కానీ, కనీసం పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొనలేదు. కేటీఆర్ ఆధ్వర్యంలోనే పార్టీ సమావేశాలు జరుగుతున్నాయి. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు, తనను నమ్ముకున్న వారిపై కేసులు నమోదవుతున్నప్పటికీ కేసీఆర్ మౌనం వీడకపోవటం పట్ల కొందరు కార్యకర్తలు



అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే వచ్చే ఏడాది జనవరి నుంచైనా కేసీఆర్ పాలిటిక్స్ లో యాక్టివ్ అవుతారన్న నమ్మకం లేదని కొందరు బీఆర్ఎస్ నేతలు

మిగతా 2వ పేజీలో...



## అజాద్ అడుగు జాడల్లో నడవాలి

మౌలనాకు ముస్లింల సంక్షేమ సంఘం నివాళి 2లో



మున్సిపాలిటీ పరివేక్షణ పాతర 2లో

## షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ బలపడుతుంది

- పాలపర్తి విజేష్ రాజ్
- విద్యార్థులకు రూ.15వేల భృతి ఊసేది : తుమ్మల సుబ్బారావు
- నిరుద్యోగులకు నెలకు రూ.3వేల హామీ అమలెప్పుడు : పులిపాటి
- ఏడాదికి రైతులకు ఇస్తామన్న రూ.30 వేలు ఇంకెన్నాళ్లు : వేల్పుల వెంకటేశ్వర్లు
- చీమకుర్తి గ్రానైట్ పై నిఘా ఏది : దుంప ఎలమందరెడ్డి
- విద్యార్థుల పెండింగ్ స్కాలర్ షిప్‌ల విడుదల ఎప్పుడు : విద్యాసాగర్
- ఒంగోలు ప్రభుత్వ డెయిరీ ఎప్పుడు ప్రారంభిస్తారు : మైనంపాడు



2లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ షర్మిలా రెడ్డి నాయకత్వంలో అత్యంత వేగంగా బలం పుంజుకుంటుందని సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్ అన్నారు.

# నాపై ఎలాంటి దాడి జరగలేదు

## కలెక్టర్ ప్రతీక్ జైన్



**నీలగిరివార్త - వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

లగచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ పై ఎలాంటి ఎలాంటిది దాడి జరగలేదని కలెక్టర్ పేర్కొన్నారు అదేవిధంగా. నాతో మాట్లాడుతున్న సమయంలో కొందరు అల్లరి ముఖాలు దౌర్జన్యంగా దాడి చేయాలని చూశారని పేర్కొన్నారు ఆ గ్రామంలో ప్రజల ఇలాంటి తప్పులేదని తోటి ఉద్యోగస్తులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. నేను వీధుల్లోకి వెళ్తున్నాను మీరు కూడా తమ తమ ఆఫీసులకు వెళ్లి విధులు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు ప్రజలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అందరం సహకరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.




# విజయపథంలో సాగాలి

## కోట్నాక తిరుపతి

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్:**

మంచిర్యాల జిల్లా లక్షేట్‌పేట లోని తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో సోమవారం జోనల్ లెవల్ క్రీడలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి పాల్గొ న్నారు. విద్యార్థులు, క్రీడాకారులు పాఠశాల బృందం ఘనంగా స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యా రంగాలోనే కాకుండా క్రీడారంగంలో కూడా ప్రతిభ చూపిం చా లి అని అన్నారు. క్రీడలు మానసిక ఒత్తిడిని తాగించి ఆరోగ్యంగా ఉండేందుకు దోహద పడుతాయి అని అన్నారు. మునుముందు జిల్లాకు రాష్ట్రానికి పేరు తెచ్చే స్థాయిలో క్రీడాకారులు ఉండాలని కోరారు. విద్యార్థులు డైట్ ఛార్జులు, కాస్మోటిక్ ఛార్జులు పెంచడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంచి ర్యాల శాసన సభ్యుల కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.




# మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళులు

- దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి : డి.సైదా
- విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి : కైపు వెంకటకృష్ణారెడ్డి
- మక్కాలో పుట్టిన భారత్‌కు వలస వచ్చిన ఆజాద్ : ఉదండి
- సుదీర్ఘకాలం విద్యా శాఖ మంత్రిగా సేవలు : షేక్ రసూల్
- జాతీయ విద్యాదినోత్సవంగా ఆజాద్ జయంతి : దేవరపల్లి సుబ్బారెడ్డి
- మౌలానా పేరుతో మైనార్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలంటున్న సైదా

**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త :**

భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షులు డి.సైదా నివాళులర్పించారు. ఒంగోలు పట్టణంలో గల కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షులు డి. సైదా మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలోను,దేశ నిర్మాణం దిశగా జరిగిన ప్రయత్నాలలోను మౌలానా అబుల్ కలాం ఆజాద్ పోషించిన పాత్రను మనం స్మరించుకుందాం అంటూ ఆయన కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి,మౌలానా ఆజాద్ ఒక లోతైన పండితుడు మరియు భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి మూలస్తంభమని,విద్య పట్ల అతని నిబద్ధత ప్రశంసనీయం అని కైపు కొనియాడారు. తదుపరి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదండి మల్లికార్జునరావు మాట్లాడుతూ 1888 నవంబరు 11న ముస్లిం మతస్తులకు పవిత్ర పుణ్యక్షేత్రమైన మక్కాలో ఆలియా బేగమ్,ఖైరుద్దీన్ అహమ్మద్ దంపతులకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మించారని ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్ మాట్లాడుతూ విద్య అనేది రహస్యంగా దాచి పెట్టబడిన ధనం,విద్యయే సకల భోగాలను,కీర్తిని,సుఖాన్ని ప్రసాదిస్తుందంటూ,దేశానికి మొట్టమొదటి కేంద్ర విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఎన్నో వినూత్న సంస్కరణలు తీసుకొచ్చి 11 ఏళ్ల పాటు సేవలు అందించారని ఆయన కొనియాడారు. చివరగా కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త దేవరపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారతదేశపు మొదటి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ యొక్క విశేషమైన కృషిని గౌరవించేందుకు కాంగ్రెస్ పార్టీ మౌలానా పుట్టిన తేదీని జాతీయ విద్యా దినోత్సవం ప్రకటించి ఆయనకు ఘన నివాళి అర్పించిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పైనం మధు,మైనార్టీ నాయకులు షేక్ గౌస్ మొహిద్దీన్,షేక్ వలి, ప్రసాద్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పవర్‌లోకి రావడంలో మైనార్టీలు కీలకం

**మొదటిపేజీ తరువాయి..**


ప్రయత్నిస్తోందని, మైనార్టీలనుకాంగ్రెస్ ఓటుబ్యాంకులా చూడటంలేదన్నారు సీఎం.

**మతం పేరుతో చిచ్చు**

మతం పేరుతో మోడీ ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నారని మండిపడ్డారు మోడీ పరివార్ ను బొందపెట్టాలని అన్నారు. హిందూ ముస్లిం భాయి భాయి అన్నదే కాంగ్రెస్ విధానమని అన్నారు సీఎం రేవంత్. మోడీని ఓడించే శక్తి రాహుల్ గాంధీకి మాత్రమే ఉందని, రాహుల్ గాంధీ ఖచ్చితంగా ప్రధానమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారు గా చేసామని, అమీర్ అలీ ఖాన్ కు ఎమ్మెల్సీ ఇచ్చామని అన్నారు. కార్పొరేషన్ లలోకూడా మైనార్టీల కు అవకాశాలు ఇచ్చామని అన్నారు. వైఎస్ తరువాత ఇప్పటి వరకు సీఎంఓ లో మైనారిటీ అధికారిని నియమించలేదని అన్నారు. మన ప్రభుత్వంలో సీఎంఓలో ఒక మైనారిటీ అధికారిని నియమించా మనిన్నారు. దేశంలో మైనారిటీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందని, మోదీ పరివార్ తో ఉండాలో గాంధీ పరివార్ తో ఉండాలో మీరే నిర్ణయించుకోవాలని అన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృషి చేయాలని దేశంలో కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మహారాష్ట్రలో మహావికాస్ అగాడీ కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. దేశంలో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమించొద్దని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

# సీఎంకు సర్వే షాక్!

- ములుగు జిల్లా ఓ గ్రామంలో సర్వే బహిష్కరణ
- అభివృద్ధి పనులు చేపట్టలేదని గ్రామస్తులు ఆగ్రహం
- నిర్మల్ జిల్లాలో సైతం సర్వేకు దూరంగా జనం
- ఇథనాల్ ఫ్యాక్టరీ ఎత్తివేయాలని ప్రజల డిమాండ్
- గ్రామ సరిహద్దుల కోసం రాజన్న సిరిసిల్ల జిల్లాలో సర్వే బహిష్కరణ
- హైదరబాద్ నగరంలోనూ సర్వేలో ఎన్యుమరేటర్లకు ఎన్నో అవస్థలు



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతుంది. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న ఈ సమగ్ర కుటుంబ సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో బహిష్కరణల పర్వం కొనసాగుతుంది. రేవంత్ రెడ్డికి షాక్ ఇస్తూ గ్రామస్తులు కుల గణన సర్వే బహిష్కరిస్తున్నారు ఇదే సమయంలో రేవంత్ సర్కార్ ముందు అనేక డిమాండ్లను కూడా పెడుతున్నారు.

**ములుగు జిల్లాలో సర్వే బహిష్కరణ**

తాజాగా ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండలంలో ఐలాపూర్ షెడ్యూల్డ్ తెగ గ్రామపంచాయతీకి చెందిన పలువురు సమగ్ర కుటుంబ సర్వేను బహిష్కరించారు. తమ గ్రామానికి ఇప్పటివరకు తారురోడ్డు నిర్మాణం జరగలేదని దేశానికి స్వాతం త్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా తమ గ్రామం అభివృద్ధి చెందలేదని వారు ఆరోపించారు.

**అభివృద్ధి పనులు చేపట్టలేదని...**

గత ప్రస్తుత ప్రభుత్వాలు తమ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టలేదని పేర్కొన్నారు. గిరి వికాస పథకం ద్వారా బోర్లు వేసి ఏడు సంవత్సరాలు గడుస్తున్నా ఆ బోర్లకు ఇప్పటివరకు కరెంటు కనెక్షన్స్ ఇవ్వలేకపోయామని, తమ గ్రామానికిమౌలిక సదుపాయాలు కల్పించేవరకు తాము సర్వేను బహిష్కరిస్తామని తేల్చి చెప్పారు.

**నిర్మల్ జిల్లాలో సైతం**

ఇక ములుగు జిల్లాలోని ఐలాపూర్ గ్రామం మాత్రమే కాదు, నిర్మల్ జిల్లా లోని దిలావర్ పూర్, గుండంపెల్లి గ్రామాలలో ప్రజలు కూడా కులగణన సర్వేను బహిష్కరించారు. అక్కడ నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా వారు గత కొద్దిరోజులు గా ఆందోళనలు చేస్తున్నారు. ఇక ఇదే సమయంలో ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సర్వే ను ప్రారంభించడంతో వారు సర్వేను బహిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.

**ఇథనాల్ ఫ్యాక్టరీ ఎత్తివేతకు డిమాండ్**

తమ గ్రామాలకు హాని కలిగించే ఇథనాల్ ఫ్యాక్టరీని ఎత్తివేస్తేనే తమ గ్రామంలో సర్వే నిర్వహించాలని వారు చెబుతున్నారు. ఇక ఈ మేరకు తీర్మానం కూడా చేసి అక్కడ అధికారులకు అందజేశారు. అధికారులు కూడా ఏమీ చేయలేక అక్కడనుండి వెళ్ళిపో యారు. ఇక రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంత కుంట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో తమ గ్రామానికి సరిహద్దులు నిర్ణయించడంతోపాటు ఓటరు జాబితా తేల్చే వరకు సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించబోమని వారు తెలిపారు.

**గ్రామ సరిహద్దుల కోసం...**

గొల్లపల్లి గ్రామం నుంచి కొత్తగా ఏర్పడిన వెంకట్రావుపల్లి సరిహద్దులను మార్చి కొత్త సరిహద్దులతో గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారని గ్రామస్తులకు తెలియకుండా అధికారులు తీసుకున్న ఈ నిర్ణయాన్నితాము అంగీకరించేది లేదన్నారు. తమ గ్రామ సరిహద్దులను తేలిస్తేనే కుటుంబ సర్వేకు సహకరిస్తామని వారు పేర్కొన్నారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ప్రజలు సర్వేను బహిష్కరించి రేవంత్ రెడ్డి ముందు కొత్త సమస్యలను పెడుతున్నారు.

**హైదరాబాద్‌లో ఎన్యుమరేటర్లకు ఎన్నో అవస్థలు**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సర్వేలో ఎన్యూమరేటర్లు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళా ఎన్యూమరేటర్లు విధి నిర్వహణలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి కొనసాగుతుంది. ఇలాంటి సమస్యలు హైదరాబాద్? నగరంలో ఎక్కువగా ఎదురవుతున్నాయి. కొంతమంది ఇంటికి వెళితే ఇంటి యజమానులు దుర్భాష లాడటం, మీకెందుకు మా ఇంటి వివరాలు చెప్పాలంటూ, కుక్కలను వదులుతున్నారని మహిళా ఎన్యూమరేటర్లు కన్నీళ్లు పెట్టుకున్నారు. బంజారాహిల్స్ ప్రాంతంలో బాధ్యతలు నిర్వర్తించిన ప్రభుత్వ ఉపాధ్యాయినులు సమగ్ర కుటుంబ సర్వే చేయడానికి వెళ్లారు. స్థానిక గతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినులుగా విధులు నిర్వహిస్తున్న అపురూప, రమ్యశ్రీ సర్వే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సర్వేలో భాగంగా బంజారాహిల్స్‌లోని అరోరా కాలనీలో ఓ అపార్ట్‌మెంట్ వద్దకు వెళ్లారు. అక్కడ నివసించే ఓ మహిళ తమతో దురుసుగా ప్రవర్తించారని, అలాగే దుర్భాష లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇలాంటి అనుభూతే మరో చోట సర్వే చేస్తున్నప్పుడెదురైందని వారిరువురు వాపోయారు. బంజారాహిల్స్ సాగర్ సొసైటీ ప్రాంతంలో కొన్ని నివాసాల వద్ద కు వెళితే యజమానులు తమపై పెంపుడు కుక్కలను ఉసిగొల్పారని ఆవేదన వ్యక్తం చేశారు. పలు నివాసాల్లో యజమానులు తలుపులు తీయడం లేదని చెప్పారు. తమ వ్యక్తిగత వివరాలు మీకెందుకు చెప్పాలంటూ తిరిగి ఎదురుప్రశ్నలు వేసి నిలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే అరోరా కాలనీ ఘటనపై తమ ఉన్నతాధికారి జీహెచ్‌ఎంసీ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారని ఉపాధ్యాయులు తెలిపారు.

# మున్సిపాలిటీ పరివేక్షణ పాతర

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్**

: మందమర్రి మున్సిపాలిటీలో కోట్లాది రూపాయలతో ప్రారంభించిన ట్యాంక్ బండ్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్'లు నిరుపయోగంగా నిలుస్తున్నాయి. నిర్వహణ, పరివేక్షణ లేక ఓపెన్ జిమ్'లు పార్కులలోని పరికరాలు పాడైపోయాయని ఎక్కడికక్కడ ప్రజలు నిత్యం మొత్తుకుంటున్న పట్టించుకునే నాథుడే మున్సిపాలిటీలో కరువయ్యారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తలమానికంగా ప్రచారం జరుగుతున్న ఊరు మందమర్రి మినీ ట్యాంక్ బండ్ చెరువు ముఖద్వారం లక్షలాది రూపాయలతో హంగులు రంగులతో తీర్చిదిద్దిన కేవలం ముందు భాగం ఆలంకరప్రాయంగా మాత్రమే మిగిలిపోయింది. చెరువు కట్టపై ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ అచ్చం రైల్వే ట్రాక్ ను తలపించడం చూడవచ్చు. కొనుగోలు చేసి నట్టిన ఖరీదైన మొక్కలకు నీరు పట్టకపోవడంతో ఎండిపోవడం పశువులకు మేకలకు ఆహారంగా మారడంతో ముళ్ల మొక్కలకు కేంద్రమైంది చెరువు కట్ట. ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్ లలో పరికరాలు పూర్తిగా చెడిపోవడం, విరిగిపోవడం, తుప్పు పట్టి పాడైపోవడం, రబ్బర్ మ్యాట్ లు తొలగిపోవడం చూడవచ్చు. లక్షలాది రూపాయలతో ఏర్పాటు చేసిన ఐ లవ్ మందమర్రి పట్ల స్థానిక అధికారుల నిర్లక్ష్యం కారణంగా అసాంఘిక కార్యకలాపాలుకు, మద్యం ప్రియులకు అడ్డగా మారింది బాధ్యత లేని ఈ ప్రేమ ప్రాంతం. ఇక సింగరేణి పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన జిమ్, పార్క్ పరికరాలు యువత పెద్దల వ్యాయామం, పిల్లల ఆటలకు మేలు చేయడం కంటే తీవ్రంగా గాయపరిచే పరికరాలుగా మైదానంలో చూడవచ్చు. మున్సిపల్ కమిషనర్ వివరణ కోరగా పరిశీలించి వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని అన్నారు.









# హుటాహుటిన ఢిల్లీకి కేటీఆర్!

**మొదటిపేజీ తరువాయి..**

చేస్తూ ఉన్నారు. అరెస్ట్ అయితే రెండు నెలలు జైలులో ఉండి ట్రిమ్ అవుతానని ఆయన ఇటీవల వ్యాఖ్యానించారు.

**కేంద్రం ఎలా స్పందిస్తుందన్న ఆసక్తి**

ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి సర్కార్ ను టార్గెట్ చేసేందుకు ఈ రోజు కేటీఆర్ ఢిల్లీకి వెళ్లినట్లు తెలుస్తోంది. అమృత్ టెండర్లలో అవకతకవలపై ఆధారాలను ఆయన కేంద్ర మంత్రికి సమర్పించే అవకాశం ఉంది. దీంతో కేంద్ర మంత్రి ఈ వ్యవహారంపై ఎలాంటి చర్యలు తీసుకునే అవకాశం ఉందనే అంశంపై జోరుగా చర్చ సాగుతోంది.

# షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ బలపడుతుంది

- పాలపర్తి విజేష్ రాజ్
- విద్యార్థులకు రూ.15వేల భృతి ఊసేది : తుమ్మల సుబ్బారావు
- నిరుద్యోగులకు నెలకు రూ.3వేల హామీ అమలెప్పుడు : పులిపాటి రాఘవులు
- ఏడాదికి రైతులకు ఇస్తామన్న రూ.30 వేలు ఇంకెన్నాళ్లు : వేల్పుల వెంకటేశ్వర్లు
- చీమకుర్తి గ్రానైట్ పై నిఘా ఏది : దుంప ఎలమందరెడ్డి
- విద్యార్థుల పెండింగ్ స్కాలర్ షిఫ్‌ల విడుదల ఎప్పుడు : విద్యాసాగర్
- ఒంగోలు ప్రభుత్వ డెయిరీ ఎప్పుడు ప్రారంభిస్తారు : మైనంపాడు సుబ్బారావు

**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావుగౌడ్) - నీలగిరివార్త:**



సోమవారం నాడు సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని చీమకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమన్వయకర్త పాలపర్తి విజేష్ రాజ్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా సంతనూతల పాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ సంతనూతల పాడు నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్‌గా నియమించినందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డికి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ షర్మిలా రెడ్డి నాయకత్వంలో అత్యంత వేగంగా బలం పుంజుకుంటుందన్నారు. షర్మిలమ్మ నిత్యం ప్రజాసమస్యతో అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. పార్టీలో యువకులకు ప్రాధాన్యం పెంచి, సీనియర్ నాయకులు సలహాలతో పార్టీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారంటూ ఆయన కొనియాడారు. అంతేకాకుండా ఈ నెల వ్యవధిలో మండలాల వారీగా రివ్యూ మీటింగులు నిర్వహించి, మండల కమిటీలు,నియోజకవర్గ కమిటీలు వేయనున్నాట్లుగా విజేష్ రాజ్ ప్రకటించారు. ముఖ్యంగా సంతనూతలపాడు నియోజకవర్గంలో గల ప్రజా సమస్యల మీద,అలాగే రాష్ట్ర సమస్యలమీద,ఎన్డీఏ కూటమి ప్రభుత్వ వైఫల్యాలమీద విస్తృత పోరాటాలు చేసేనా సరే నిత్యం ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందంటూ ఆయన హామీ ఇచ్చారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టి నేటికీ నాలుగు నెలలు పూర్తి వస్తున్నప్పటికీ ఎన్నికల హామీల్లో భాగంగా చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6 పథకాల అమలు చేసే పరిస్థితులు కనబడటం లేదన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ముందే అవగాహన ఉన్నా కూడా ఎన్నికలలో ఓట్లు కోసం బూటకపు హామీలతో ప్రజలను వంచించాయి కూటమి పార్టీలకు రానున్న రోజుల్లో ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు తెల్లకార్డు ఉన్న ప్రతి ఇంటికి సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు అని హామీ ఇచ్చి,ఇప్పుడు వివిధ ఆంక్షలు విధించి కొందరికే ఈ పథకం అమలు అయ్యేలాగ చేయడం, రాష్ట్ర మహిళలను మోసం చేయడంలో భాగమే కదా అని పేర్కొన్నారు. అంతేకాకుండా మహిళలకు ఉచిత బస్ పథకాన్ని కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిన కొద్ది సమయంలోనే అమలు చేయడం జరిగింది. మరి ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలవుతున్నా కూడా ఈ పథకం అమలుకు మీనమేషాలు లెక్కిస్తుండటం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ మోసాలకు నిదర్శనం మన్నారు. అనంతరం నాయకులు తుమ్మల సుబ్బారావు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే అంత మందికి సంవత్సరానికి 15వేల రూపాయల భృతి ఇస్తామని ఎన్డీఏ పార్టీలు హామీ ఇచ్చారని,ఈ విద్య సంవత్సరం మొదలు అయ్యి 5 నెలలు అయిన దీన్ని అమలు చేసే దాఖలాలు కనిపించకపోతే ఏలా అంటూ ప్రశ్నించారు.



# మౌలనాకు ముస్లింల సంక్షేమ సంఘం నివాళి

**అజాద్ అడుగు జాడల్లో నడవాలి : షేక్ మొహమ్మద్ రఫీ**

**జాతీయ విద్యా విధానం అభివృద్ధి విశేష కృషి : షేక్ అబ్దుల్ ఖలీల్**

**బ్యూరో ఇంచార్జి (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త:**

స్వాతంత్ర సమర యోధుడు భారత రత్న మౌలానా అబుల్ కలాం అజాద్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలనిహిముస్లింల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మొహమ్మద్ రఫీ పేర్కొన్నారు. శనివారం నాడు ఒంగోలు పట్టణంలో గల స్వాతంత్ర సమర యోధుడు భారత రత్న మౌలానా అబుల్ కలాం అజాద్ కాంస్య విగ్రహానికి " ముస్లింల సంక్షేమ సంఘం " ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ " మోహమ్మద్ రఫీ అహ్మద్ " ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ముస్లిం మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మౌలానా కు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు " మోహమ్మద్ రఫీ " మాట్లాడుతూ భారతదేశం మొట్టమొదటి కేంద్ర విద్యాశాఖమంత్రిగా 11 ఏళ్లు మౌలానా అబుల్ కలాం అజాద్ విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు. అంతేకాకుండా మౌలానా స్వాతంత్రం పోరాటంలో కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం అభివృద్ధి కోసం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విశేష కృషి చేశారని ఆయన కొనియాడారు. స్వాతంత్ర ఉద్యమం తొలి రోజులలో మహాత్మా గాంధీజీతో కలసి అనేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం అజాద్ దేశం కోసం ఆయన అందించిన సేవలు ఎన్నటికీ మరవలేమన్నారు. నేటి యువత అయన చూపిన మార్గంలో నడవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి షేక్ వహీద్, షేక్ హాజిగౌస్,పఠాన్ సర్దార్ ఖాన్,షేక్ మహబూబ్ బాషా(ఎం ఆర్ కె భాష)తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఇలాఖాలో ఉద్రిక్తత

**మొదటిపేజీ తరువాయి..**

జరిగిందని అన్నారు. అభివృద్ధిని స్వాగతించాలి. అభ్యంతరాలు ఉంటే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలన్నారు. 80 శాతం మంది భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మరో 20 శాతం మంది కావాలనే రెచ్చగొడుతున్నారన్నారు. ప్రభుత్వం ఏంచేసినా ప్రజలకు లాభం చేయడం కోసమే చేస్తుం దన్నారు. ఎవరికీ పెద్దగా గాయాలు కాలేదని, వాహనాలు దెబ్బతిన్నాయన్నారు.

**ఫార్మా సంస్థ ఏర్పాటుకు భూసేకరణకు యత్నం.**

ఈ ప్రాంతంలో ఫార్మా సంస్థ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందుకు సంబంధించి దుద్యాల మండలం లగచర్లకు చెందిన రైతులతో సర్కార్ అధికారులు సంప్రదింపులు చేస్తున్నారు. ఐతే కొందరు రైతులు ఫార్మా సంస్థ ఏర్పాటును వ్యతిరేకిస్తూ వస్తున్నారు. ఈ రోజు ఇందుకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని దుద్యాల శివారులో అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కడా) స్పెషల్ ఆఫీసర్ వెంకటరెడ్డి, అడిషనల్ కలెక్టర్ లింగనాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ తదితరులు అక్కడికి వెళ్లారు. అయితే రైతులు ప్రజాభిప్రాయ సేకరణ వద్దకురాకుండా లగచర్లలోనే ఉన్నారు. విషయం తెలుసుకున్న కలెక్టర్, అధికారులు రైతులు వద్దకు వెళ్లే ప్రయత్నం చేశారు. గ్రామం వద్దకు కలెక్టర్, ఇతర అధికారులకు చెందిన వాహనాలు రాగానే రైతులు తీవ్ర ఆగ్రహంతో దాడికి దిగినట్లు తెలుస్తోంది.

# కేసీఆర్ మాట నిలబెట్టుకుంటారా?

**మొదటిపేజీ తరువాయి..**

బాహాటంగానే తమ అపనమ్మకాన్ని వ్యక్తంచేస్తున్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన నాటినుంచి కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారు పలు సందర్భాల్లో కేసీఆర్ టార్గెట్ గా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు విమర్శల దాడి చేసినా కేసీఆర్ ఏమాత్రం స్పందించలేదు. బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొనలేదు. ప్రతిపక్ష నేత హోదాలో అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని భావించినప్పటికీ హాజరు కాలేదు. కేవలం బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు మాత్రమే అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్ ఇక నుంచి నేనేంటో కాంగ్రెస్ ప్రభుత్వానికి చూపిస్తానంటూ హెచ్చరించారు. అప్పట్లో బీఆర్ఎస్ నేతలు తెగ సంబరాలు చేసుకున్నారు. బాస్ రీఎంట్రీ అంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశారు. కేసీఆర్ వ్యాఖ్యలతో కొందరు బీఆర్ఎస్ నేతలు అధికార పార్టీపై దూకుడుగా వ్యవహరించారు. దీంతో వారిపై పలు కేసులు నమోదయ్యాయి. కానీ కేసీఆర్ మాత్రం ఫామ్ హౌస్ నుంచి బయటకు రాలేదు. దీంతో కొందరు బీఆర్ఎస్ నేతలు అధినేత తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోయిన నాటి నుంచి బీఆర్ఎస్ బాధ్యతలను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భుజానికెత్తుకున్నారు. అసెంబ్లీలోనూ బయట అన్నీతానై పార్టీని ముందుండి నడిపిస్తున్నారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి దూకుడు ముందు కేటీఆర్ తేలిపోతున్నారన్న విమర్శలు ఉన్నాయి. రేవంత్ వ్యూహంలో కేటీఆర్ తేలిగ్గా చిక్కుకుంటున్నారని, తద్వారా ప్రజా సమస్యలపై అధికార పార్టీని నిలదీయాల్సిందిపోయి ఇతర అంశాలపై కేటీఆర్ ఫోకస్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హరీశ్ రావు అప్పుడప్పుడూ మీడియా ముందుకొచ్చినా గతంలోలా పార్టీ తరఫున తన వాయిస్ వినిపించడం లేదన్న వాదన ఉంది. ఈ క్రమంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంట్రీ ఇస్తేనే అధికార పార్టీకి దీటుగా సమాధానం చెప్పొచ్చునని బీఆర్ఎస్ నేతలు పేర్కొంటున్నారు. గతంలో పలు సందర్భాల్లో ఇక నేను వస్తున్నా అధికార పార్టీ భరతం పడతా అంటూ కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఆయన ఇప్పటికీ బయటకు వచ్చి అధికార పార్టీ దూకుడును అడ్డుకోవడానిక ప్రయత్నించిన దాఖలాలు లేవని బీఆర్ఎస్ నేతలు వాపోతున్నారు. అయితే, తాజాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ను ఎర్రబెల్లి దయాకర్ రావు తో పాటుపాలకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు ఫామ్ హౌస్ లో కలిశారు. ఈసందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ను ఉద్దేశించి ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికి కానీ రౌడీ పంచాయితీ చేయడానికి కాదంటూఘాటుగా విమర్శించారు ప్రజలని కాపాడాల్సింది పోయి భయపెడతారా? అంటూ కేసీఆర్ విరుచుకుపడ్డారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఏం చేసింది, ప్రస్తుతం 11 నెలల కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయాం అనే విషయాన్ని ప్రజలకు అర్థమైందని, రాబోయే రోజుల్లో కచ్చితంగా మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. అధికార పార్టీకి మనం ఇచ్చిన గడువు అయిపోయింది. ఇకనుంచి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు, ఇక నుంచి తాను పాలిటిక్స్ లో యాక్టివ్ అవుతానని కేసీఆర్ చెప్పారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త



తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 12 -11-2024

05

## మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు ఒంగోలు తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ పెద్ద దోర్నాల నాయకులు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 11.

మాదిగ జాతి యు గ పురుషుడు,వర్గీకరణ పోరాట వీరుడు, మందకృష్ణ మాదిగ ఒంగోలు వస్తున్న సందర్భంగా స్వాగతం పలికేందుకు పెద్ద దోర్నాల మండల ఎమ్మార్పీఎస్ నాయకులు సింగ. నాగభూషణం, దోర్నాల మండల అధ్యక్షులు కటికల. దానం, జీన,పుప్పాల. రాజయ్య,తదితరులు ఒంగోలు కు తరలి వెళ్లారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి 1994 సంవత్సరంలో పురుడు పోసుకున్న ఉద్యమాల పురిటిగడ్డ ప్రకాశం జిల్లా, వర్గీకరణ విజయసారథి మాదిగ ఉప కులాల బిడ్డలకు వందేళ్లు బంగారు భవిష్యత్తు కు 30 ఏళ్లు (1994–2024) ఉద్యమం పోరాట ఫలితముగా గౌరవ సుప్రీంకోర్టు,7 గురు సభ్యుల, రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన సంచలన తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించిన మొదటిసారి ఒంగోలు నగరమునకు విచ్చేయుచున్న, వర్గీకరణ పోరాట వీరుడు మాదిగ జాతి యుగపురుషుడు మందకృష్ణ మాదిగ కు అపురూప ఘన స్వాగతం పలికేందుకు పెద్ద దోర్నాల మండల ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు, దోర్నాల మండలం, సింగ నాగభూషణం, దోర్నాల మండల అధ్యక్షుడు కటికల దానం,కోశాధికారి కటికల జీన, పుప్పాల రాజయ్య, దోర్నాల నాయకులు జెడ్డా హనోక్, ఉపాధ్యక్షులు సింగ,రాజు,ఎల్.ఎల్.బి. సింగ. పోలు రాజు, యేసే పోగు దినేష్ కుమార్, పెద్ద దోర్నాల మండల నాయకులందరూ, మందకృష్ణ మాదిగకు ఒంగోలు నగరంలో ఘన స్వాగతం పలికేందుకు తదితరులు పాల్గొన్నారు.

## 13న కె.ఆర్.పురం ఐటిడిఏను సందర్శించనున్న జెసి పి. ధాత్రిరెడ్డి

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిది

ఏలూరు జిల్లా కె.ఆర్.పురం, నవంబరు, 11 జాయింట్ కలెక్టరు, ఐ.టి.డి.ఎ. ప్రాజెక్ట్ అధికారి పి. ధాత్రిరెడ్డి, ఈనెల 13వ తేదీ బుధవారం కె.ఆర్.పురం ఐ.టి.డి.ఎ కార్యాలయం నందు వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. తదుపరి క్షేత్ర స్థాయిలో సందర్శిస్తారు. అనంతరం కె.ఆర్.పురం ఐ.టి.డి.ఎ నందు ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరిస్తారు.

## రెండవ కార్తీక సోమవారం ఏకాదశి





పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 11.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, కార్తీక రెండవ సోమవారం ఏకాదశి కావడంతో పంచాక్షరి మంత్రము, ఓం నమశ్శివాయ అంటూ జపించుకుంటూ ఉపవాస దీక్షతో ఉన్న స్వాములు శివాలయాల్లోకి వెళ్లి పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దోర్నాల్లోని శివాలయములో మట్టి ప్రమిదలలో నువ్వుల నూనె, ఆవు నెయ్యి, పోసి 365 ఒత్తుల తో దీపాలను వెలిగించారు సోమవారం ఉదయం కార్తీక పురాణమును, లింగాష్టకము జపించారు,శివునికి పంచామృతాభిషేకం, నిరాజనం మంత్రపుష్పం, ఆలయ పూజారులు చేత పూజలు నిర్వహించారు. మరియు మోట్ల మల్లికార్జున పురము నందు వెలసిన మోట్ల మల్లికార్జున స్వామి కి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించి, ఒత్తుల తో దీపాలను వెలిగించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అదే సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు పట్టణ సీఐ సుదర్శన్ రెడ్డి అక్రమ బదిలీను ఆపాలి ప్రజా సంఘాలు

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (11 నవంబర్)





ఎమ్మిగనూరు పట్టణంలో సిఐ సుదర్శన్ రెడ్డి బదిలీకు వ్యతిరేకంగా విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏపీ సీఐఎల్ గణేష్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసన్నకుమార్ , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రంగ స్వామి ,హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ డివిజన్ అధ్యక్షులు అజిత్ కుమార్ ఆధ్వర్యంలో సిఐ బదిలీను ఆపాలని ఆందోళన చేపట్టారు. ముఖ్యంగా పట్టణ సిఐ సుదర్శన్ రెడ్డి ఎమ్మిగనూరుకు వచ్చి మూడు నెలలు అయ్యి పట్టణంలో శాంతిభద్రతలు మెరుగు పరచారని ,అలాగే గంజాయి ,గుట్కా,జూదం, అసాంఘిక కార్యకరాకాలపై ఉక్కు పాదం మోపి అనిచివేశారని ఇటువంటి సీఐని మనం ఎప్పుడూ చూడలేదని నాయకులు పేర్కొన్నారు .కాబట్టి శాంతిభద్రతల పర్యవేక్షిస్తున్న ఇటువంటి సిఐ ను ప్రభుత్వం అక్రమ బదిలీ చేయడం సిగ్గుచేటనే కాబట్టి తక్షణమే సిఐ సుదర్శన్ రెడ్డి బదిలీను ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ థల్ రాష్ట్ర కార్యదర్శి రంగయ్య చౌదరి, ఏఐటియుసి నాయకులు తిమ్మ గురుడు, వాల్మీకి నాయకులు యాపిలయ్య,ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి విజయ్, మాల మహానాడు నాయకులు నరసన్న, ఉసేని, సిపిఎంఎల్ యోసేపు,మల్లెల గ్రూప్ సభ్యులు హనుమంతు, ఎర్రకోట అరుణ్,పరిగే రాజేష్,సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు సత్యన్న,బాలరాజు,బాబు, విద్యార్థి సంఘ నాయకులు ఖాజా, కృష్ణ,వుసేని , లక్ష్మన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.



## చెంచు గిరిజనుల సమస్యలను పరిష్కరించాలంటూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 11.

చెంచు గిరిజనుల సమస్యలు పరిష్కరించాలంటూ ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాస్పందన కార్యక్రమం సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ అన్సారియా కు కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై.ఆశీర్వాదం, కుడుముల.వెంకటేశం,చెంచు గిరిజన నాయకులు సోమవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ ను కలిసి చెంచు గిరిజన గూడెంలో తాగునీరు విద్యుత్తు లేదని రేషన్ కార్డులు. ఆధార్ కార్డులు, కుటుంబానికి 5 ఎకరాల భూమి, చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి,,( ఉద్యోగము ), ఫారెస్ట్ పరిధిలో మరియు ఐటీడీఏ పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులను, చెంచు గిరిజనులకు కల్పించాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నామని తెలిపారు. పెద్దరుట్ల చెంచు గిరిజనులలో రియాక్ట్రేషన్ క్రింద పునరావస్తావం కల్పించమని గత ప్రభుత్వంలో అధికారులు చెప్పారని, అయితే వారికి ఇంతవరకు ఎటువంటి సదుపాయాలు కల్పించలేదని తెలిపారు. నందిగూడెం సమీపంలో ఉన్న ఎర్రకురవ చెంచులకు కరెంటు వీధిలైట్లు,రోడ్లు, కల్పించాలని కోరామన్నారు. అడవి హక్కుల చట్టం కింద చెంచులకు భూమి పట్టాలు ఇవ్వాలని,



గిరిజన,సంక్షేమ హాస్టల్లో చదువుతున్న పిల్లలకు పౌష్టికారాన్ని అందించాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చెంచు గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరమని కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై.ఆశీర్వాదం సోమవారం తెలిపారు.కొన్ని చెంచు గిరిజన గూడెంలలో 1986 సంవత్సరముల కట్టించిన బిల్డింగులు పాడుబడిపోయినవి,అవి ఎప్పుడు విరిగి పడతాయని, చెంచు గిరిజనులు భయముతో బిక్కుబిక్కుమంటున్నారన్నారు అని ఆశీర్వాదం తెలిపారు.కావున పాత ఇళ్ల బదులు వాటి స్థానంలో కొత్త ఇల్లు నిర్మాణం చేపట్టాలని, ఇల్లు లేని నిరుపేద గిరిజనులు అందరికీ నూతన భవనాలను నిర్మించాలని, చెంచు గిరిజన గూడెంలో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్‌ను కోరమని వై. ఆశీర్వాదం తెలిపారు. స్పందించిన ప్రకాశం జిల్లా కలెక్టర్ అన్సారి యా మాట్లాడుతూ చెంచు గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ చెప్పడం జరిగిందనివై.ఆశీర్వాదం. ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై.ఆశీర్వాదం, ధంసం. వెంకటేశం, పి. కిరణ్, దాసరి గురవయ్య, అంకన్న, భ్రమరాంబ, దాసరి అంకన్న, సువార్త, గువ్వలు వీరయ్య, బయమ్మ, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### 27 రోజుల్లో రూ. 18 వేల కోట్ల రుణమాఫీ

### విద్య, వైద్యానికి పెద్దపీట

### రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి





ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్11:

రాష్ట్ర ప్రభుత్వం రైతు కళ్ళల్లో ఆనందం చూడడానికి, రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం చిన్నవెంకటగిరి గ్రామంలో పర్యటించి అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, లబ్ధిదారులకు కళ్యాణాలక్ష్మీ/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. చిన్నవెంకటగిరి గ్రామం ఎస్సి/బిసి కాలనీలో రూ. 13 లక్షల వ్యయంతో, ప్రాథమిక పాఠశాల వద్ద రూ. 21 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతు కళ్ళల్లో ఆనందానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ చేపట్టిందని, 27 రోజుల్లోనే రూ. 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, ఇంకా13 వేల కోట్ల రుణమాఫీ డిశంబర్ మాసంలోగా పూర్తి చేస్తుందని అన్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం 19,36,000 ఇండ్లు కడితే, ఇప్పుడు మొదటి విడతగా 4,50,000 ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తుందని, రాబోయే 4 సంవత్సరాల్లో 20 లక్షల ఇండ్ల లక్ష్యంగా అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని, పేదోడి పిల్లవాడికి మంచి విద్య అందేట్లు అనేక సంస్కరణలు చేపట్టిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద రూ. 657 కోట్లు ఖర్చు పెట్టి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన చేసిందని అన్నారు. పూర్తి పారదర్శకంగా 40 వేల మందికి ప్రమోషన్లు, బదిలీలు చేపట్టిందని, మెగా డిఎస్సి ద్వారా 11 వేల 56 టీచర్ ఉద్యోగాల నియామకం చేసిందని మంత్రి అన్నారు. 40 శాతం మేర మెస్ చార్జీలు పెంచిందని, కాస్మెటిక్ చార్జీలు పెంపుదల చేసిందని మంత్రి తెలిపారు. ఈ రేస్ కార్లలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం గుర్తించి, చట్ట ప్రకారం ప్రజాప్రతినిధిని ప్రశ్నించుటకు గవర్నర్ అనుమతికి 13 రోజుల క్రిందట లేఖ వ్రాసామని, ఇంకనూ బదులు రాలేదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం ప్రజా ధనాన్ని పెద్ద ఎత్తున దుర్వినియోగం చేసిందని, అవినీతి జరిగిన ప్రతిచోటా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని, దోషులు తప్పించుకోలేరని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

### ఉద్యమకారుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల సంఘం

ఖమ్మం(వైరా), నీలగిరి వార్త నవంబర్ 11:

వైరా గురుకుల కళాశాల క్రీడల పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలసి వినతి పత్రం అందించారు తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇంటి నిర్మాణ వ్యాయం ప్రతినెల గౌరవ వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు. ఉద్యమకారుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘ నాయకులు వినతి పత్రంలో కోరారు



కార్యక్రమంలో టి యు ఎస్ ప్రధాన కార్యదర్శి గౌరవరపు జగదీష్ (డేవిడ్ రాజు) గౌరవ అధ్యక్షులు వేమల గోపాలరావు, ఉపాధ్యక్షులు సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్, ప్రచార కార్యదర్శి షేక్ లాల్ మియా, ఓర్సు శ్రీనివాసరావు, సయ్యద్ అతావుల్లా, కోశాధికారి మిట్టపల్లి రాఘవరావు, నాయకులు వెంకటకృష్ణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్‌గా కొత్తా పలువురి ప్రముఖుల అభినందనలు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 11:

ఖమ్మంకు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్తా వెంకటేశ్వరరావు ఇంటర్నేషనల్ 106 ఏ వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ గా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక వాసవి గార్డెన్ లో వాసవి క్లబ్ కమిటీ సమావేశమై ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కు ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కొత్తా వెంకటేశ్వరరావు ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారిగా కడవెండి శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా రేగూరి హనుమంతరావు, గుమ్మడవల్లి శ్రీనివాసరావులు వ్యవహరించారు. వెంకటేశ్వరరావు నామినేషన్ పరిశీలించి అతనిని ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ 106 ఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల అనంతరం ఎన్నికల అధికారులు కొత్తాకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి క్లబ్ సభ్యులు పసుమర్తి రామమోహన్, జి దివాకర్ గుప్తా, వెచ్చ హరిబాబు, ఆత్మకూరి వెంకట్రామారావు, బోళ్ల రాధాకృష్ణ, మాసెట్టి వరప్రసాద్, ఆకుల సంతోష్, బచ్చు మురళి, బచ్చు





ప్రసాదు, గార్లపాటి సంతోష్, నేలకొండపల్లి వాసవి క్లబ్ ప్రెసిడెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కొత్త వెంకటేశ్వరరావు నియామకం పట్ల పలువురు ప్రముఖులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే సతీమణి ముత్తమ్మ మృతి



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 11:

నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామానికి చెందిన దివంగత కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే పొట్ట పింజర హుస్సేనయ్య సతీమణి ముత్తమ్మ(84) ఆదివారం రాత్రి మృతి చెందారు. వీరికి నలుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నలుగురు కుమారులలో పెద్ద కుమారుడు శ్రీనివాస్ గతంలో మృతి చెందగా, రెండవ కుమారుడు వేలాద్రి ఖమ్మంలో ప్రైవేటు ఉద్యోగిగా పనిచేస్తున్నారు. గత కొంతకాలంగా ముత్తమ్మ ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ఆదివారం రాత్రి ఆకస్మి కంగా మృతి చెందారు. ఆమె మృతి విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఇంచార్జి దయాకర్ రెడ్డి, నాగిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్టెకోల నాగార్జునరావు, మీసా ముత్తయ్య, మీసా నాగేశ్వరరావు, కట్టెకోల నాగేశ్వరరావు, సుధాకర్, అనగాని నరసింహారావు, బోదులబండ సొసైటీ అధ్యక్షుడు అనంత్ కాశయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ ఖాజామియా, డాక్టర్ అహమ్మద్ తదితరులు ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదివారం స్వగ్రామమైన బోదులబండ గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

## పలు గ్రామాలలో ,కళ్యాణ లక్ష్మి మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అర్హత కలిగిన లబ్ధిదారులకు పంపిణీ





**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ :**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గ్రామాలలో ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అనగా కళ్యాణ లక్ష్మి మరియు సీఎం రిలీఫ్ ఫండ్స్ ను సోమవారం రోజున మండల రెవెన్యూ అధికారైన రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు, ఆధ్వర్యంలో చెక్కులు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, భీమదేవరపల్లి మండలం యూత్ అధ్యక్షులు నారగోని నరేందర్, మల్లారం కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్ , భీమదేవరపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి సదానందం,విశ్వనాధ కాలనీ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వల్లెపు మహేందర్, గట్ల నర్సింగాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు పూర్ణచందర్, బొల్లనిపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుమన్ ,మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి , మాచర్ల కుమారస్వామి, పొన్నాల మురళి, తాళ్లపల్లి సదానందం, వెంకన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి 5లక్షల రూపాయల చెక్కును అందజేత




**దేవరకొండ నీలగిరి వార్త**
దేవరకొండ మండల పరిధిలోని బుడ్డాని తండా గ్రామానికి చెందిన నేనావత్ నర్య నాయక్ ఇటీవల ప్రమాదవశాత్తు వాగులో పడి మరణించడంతో వారి కుటుంబానికి ఆదుకోవడం కోసం ప్రభుత్వం నుండి బాధిత కుటుంబానికి మంజూరైన 5,00,000(అయిదు లక్షల రూపాయలు) విలువ గల చెక్కును బాధిత కుటుంబానికి దేవరకొండ ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్ సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, సీనియర్ నాయకులు శీరందాస్ కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,మాజి ఎంపీటీసి సీత్య నాయక్,మాజి సర్పంచ్ ఆంజయ్య, పాండు నాయక్ మోహన్.అంజి ,ఉప సర్పంచ్ మహేందర్ నాయక్,వెంకటయ్య యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్,తహసీల్దార్ సంతోష్ కిరణ్ కుమార్.పంచాయతీ కార్యదర్శి సంరీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం దీపోత్సవం

**కార్తీక మాసంలో ఆకాశదీపం చూసినవారికి అదృష్టం**

**దేవాలయ ధ్వజస్తంభానికి ఆకాశ దీపాలు**

**భారీగా హాజరవుతున్న భక్తులు**

**దేవాలయంలో దైదిప్యమానంగా కార్తీక దీపోత్సవం**

**దేవరకొండ నీలగిరి వార్త**
దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం కార్తీకదీపం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కోశాధికారి చేరిపల్లి యల్లయ్య జయలక్ష్మి దేవాలయ గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం స్వామివారికి అర్చనలు అభిషే కాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు .అనంతరం సాయంత్రం 6 గంటలకు దేవాలయ ప్రాంగణం వద్ద ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వ హించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ స్పందన వస్తుందని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ విజయవంతం చేస్తున్నట్లు ఆయన తెలి పారు. ప్రతిరోజు మాసమంతా ఆకాశ దీపతో కార్యక్రమాలను నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు, పున్న శ్రీనివాసులు,మాకం చంద్రమౌళి, మునిని అంజన్,ఇడం రవికుమార్ ఉమా,,పున్న వెంకటేష్ నేత, ఆలయ అర్చకులు రవి స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ పీఫ్, ఈ ఎస్ ఐ వెంటనే జమచేయాలి



**పీఫ్ విత్ డ్రాల్ సమస్యను పరిష్కరించాలి**

**సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరెట్ ఏ వో కు వినతి**

**వెంటనే సమస్యను పరిష్కరించాలని కమీషనర్ గారి గారిని ఆదేశించిన ఏ వో**

**జహీరాబాద్ నీలగిరి వార్త 12:**
జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమచేయాలని, పీఎఫ్ విత్ డ్రా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏ వో కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ గత అనేక సందర్భాల్లో పి.ఎఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించిన పరిష్కరిం చకుండా, డబ్బుల్ని జమ చేయకుండా నిర్లక్ష్యం వ్యవహరిం చడం సరైనది కాదని, తక్షణమే పెండింగ్లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. పీఫ్ విత్ డ్రా సమస్యను కూడా పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేయడమెంటని అన్నారు. అధికారులు కార్మికుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని, లేని పక్షంలో ఆందోళనను ఉదృతం చేస్తామని అన్నారు. అనంతరం ఏ వో మున్సిపల్ కమీషనర్ తో మాట్లాడి వెంటనే ఈ సమస్యల్ని పరిష్కరించాలి ఆదేశించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, యాదగిరి, మున్సిపల్ యూనియన్(సీఐటీయూ) నాయకులు యశోద, సంజీవ్, నాగమ్మ, తుకారాం, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇల్లు కూలుస్తున్నారు



కూనం నేని సాంబశివరావు



**జహీరాబాద్ నీలగిరి వార్త 11:**
హైడ్రా ను వ్యతిరేకించక పోయినా కొద్దిగా చెడు జరుగుతోందని, ఎక్కువ మంచి జరగాలని కోరుకుంటున్నా మని, పేదల ఇల్లు కూలుస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంబశివారావు మాట్లాడగ, సిపిఐ జిల్లా, రాష్ట్ర నాయకులు టి నర్సింహా, వి ప్రకాష్ రావు, జలాలుద్దిన్ తదితరులు పా ల్గొన్నారు. ప్రతి చోట ఉన్న భూ దాన్, అసైన్ భూములు ఉన్నాయని వాటిని పేదలకు పంచాలని, ఎన్నో మంచి పనులు చేయడానికి అవకాశం ఉన్నాయని, ప్రభుత్వం వాటి పై ఫోకస్ పెట్టాలన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ వందో సంవత్సరంలోకి అడుగు పెడుతోందని, 100 ఏళ్ళ వీరోచిత చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీకి ఉందని చెప్పారు.ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నప్పటికి, ప్రజల తోనే ఉంటామని, వెనక్కి పోమన్నారు. ప్రజా సమస్యలపై పోరాడతామని స్పష్టం చేశారు.బీజేపీ, బిఆర్ఎస్‌లు ఏకమై కాంగ్రెస్ పార్టీకి వ్యతిరే కం గా కుట్రలు చేస్తున్నాయని, ఇటీవల ముఖ్యమంత్రి ని మారుస్తారని బీజేపీ ముఖ్య నాయకుడు పేర్కొనడం పట్ల, ఆ నాయకుడు కాంగ్రెస్ పార్టీ కి చెందినవ్యక్తా అని ప్రశ్నించారు. హిందూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన, ఇతర మతాలపై దాడులు జరిగిన ఖండిస్తామన్నారు. ఇంకా ఎప్పుడు, మత రాజకీయాలె చేస్తారా, ప్రజల కోసం ఏమి చేయరా అని బీజేపీ ని ప్రశ్నించారు. ప్రతిపక్షం గా అడిగే హక్కు బి ఆర్ ఎస్ పార్టీ కి ఉన్నా, ఆ హక్కు హద్దులు మీరుతోందని, వారు 10 సంవత్సరాల పాలనలో చేసిన పాపాల నుండి ఎలా బయట పడాల అని కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టుకుంటుందని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆరంభలో కొంత అభివృద్ధి దిశగా వెళ్లినా, ఆ తరువాత అప్పులు, కుంభకోణాల మయం గా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా పాలనలో సర్దుకోవడం చేత కావడం లేదని, అవగాహనా కుదరడం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఐ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత దార్శనికుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

**మైనార్టీ గురుకుల పాఠశాలలో ఘనంగా విద్యా దినోత్సవం**

**మైనార్టీ విద్యార్థులు ప్రభుత్వ విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలి**

**ఉర్దూ మీడియం నూతన పాఠశాల నిర్మింప చేస్తా**

**దేవరకొండ లో ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తా**

**ఎమ్మెల్యే బాలు నాయక్**

**మైనార్టీ గురుకుల పాఠశాల అభివృద్ధికి కృషి**



**దేవరకొండ నీలగిరి వార్త**
భారతదర్శనికుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని దేవరకొండ ఎమ్మెల్యే నేను బాలు నాయక్ అన్నారు. దేవం కొండ మండలంలోని కొండ భీమనపల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో సోమవారం జాతీయ మైనార్టీ దినోత్సవం నిర్వ హించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య ద్వారానే దేశ వికాసం పురోగతి సాధించవచ్చని విశ్వసించిన భారత గొప్ప నాయకుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాత అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఉద్యోగ విద్య అవకాశాలు మెరుగయ్యాయని ఆయన తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కవి బహుభాష పండితుడని ఆయన యొక్క సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యా ర్థిని విద్యార్థులకు కాస్మటిక్ చార్జీలను పెంచి వారికి బాసటగా నిలిచిందని తెలిపారు. ముస్లిం మైనార్టీ విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎల్ సి ఓ విష్ణుమూర్తి గౌడ్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ నాయిని మాధవరెడ్డి, కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ముక్తి జావిద్ హుస్సేన్, కలీం, కాజా ,కబీర్, క్రిస్టపాల్, మునికుంట్ల విష్ణువర్ధన్ రెడ్డి, హరిలాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు బర్రె వెంకటేష్ యాదవ్ ,వీరమాన్ ,చందర్ మహేందర్ నరేష్ ఆంజనేయులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మరమ్మతుల దృష్ట్యా విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**జహీరాబాద్ నీలగిరి వార్త 12:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సబ్ స్టేషన్ లో 132/33 కెవి మరమ్మతుల దృష్ట్యా నేడు అనగా తేది 12-11-2024 మంగళవారం ఉదయం 9 గంటల నుండి 10:30 వరకు జహీరాబాద్ మండలం మొత్తము, (పట్టణ ప్రాంతం మినహాయింపు), ఝరా సంగం మండలం, న్యాల్కల్ మండలం, రాయికోడ్ మండలం, మొత్తం విద్యుత్తు సరఫరా నిలిపివేయబడునని జహీరాబాద్ డివిజనల్ ఇంజనీర్, ఏ. లక్ష్మీనారాయణ సోమవారం సాయంత్రం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం దృష్ట్యా విద్యుత్ వినియోగదారులు ఇందుకు సహకరించాలని కోరారు.

## భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలు



**జహీరాబాద్ నీలగిరి వార్త 11:**
జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గొప్ప విద్యావేత్త, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా మహనీయునికి బి ఆర్ ఎస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్ ,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, నాయకులు చిన్నారెడ్డి, సయీద్, అజీముద్దీన్, దీపక్, లక్ష్మీకాంత్, వెంకట్ సాగర్, లవన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను మర్యాదపూర్వకంగా కలిసిన హుస్నాబాద్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో దళిత సంఘాల నాయకులు సోమవారం రోజున తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను హైదరాబాద్ లో హుస్నాబాద్ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన,దళిత వర్గాల ప్రజల అభ్యున్నతికై కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

## పసుపు పండించే రైతులకు బిఎస్సి హార్టికల్చర్ విద్యార్థులచే అవగాహన



**జహీరాబాద్ నీలగిరి వార్త 11:**
జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో మల్లారెడ్డి యూనివర్సిటీ లో బి ఎస్ సి హార్టికల్చర్ చదువుతున్న విద్యార్థులు వారి మూడు నెలల వ్యవసాయ విద్యార్థుల గ్రామీణ ఖుషీ అనుభవ శిక్షణ కార్యక్రమంలో భాగంగా పసుపు పండించే రైతులకు అవగాహనా కలిగించారు. ఇందులో భాగంగా పసుపు అంటుకునే ఉచ్చులు (జిగుడు అట్ట ముక్కలూ) ద్వార తెల్ల దోమ, ఆకు పచ్చ దోమ, పెను బంక పురుగులను నియంత్రించడంలో చాలా ఉపయోగ పడతాయని తెలిపారు. జిగుడు అట్ట ముక్కలూ ద్వార పంట నష్టాన్ని తగ్గించవచ్చని, వీటిని ఒక ఎకరానికి నాలుగు నుండి ఎనిమిది అంటుకునే ఉచ్చులు వరకు అమలుపరుచుకోవచ్చని వివరించారు. ఇటీవలే బొప్పాయి పంటలో తెల్ల దోమ వల్ల వైరస్ వచ్చి చాలా నష్టం జరిగిందని, రంజోల్ రైతులు అందరు పంట మోతాన్ని తీసేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. వ్యవసాయ విద్యార్థుల గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో బాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ రావు, మల్లారెడ్డి విద్యార్థులు ప్రీతి, పూజిత, ఫైసీ, వైష్ణవి, స్నేహిత, అలేఖ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పునః ప్రారంభమైన అంతర్గత సీసీ రోడ్డు పనులు

### హర్షం వ్యక్తం చేస్తున్న 17 వ వార్డు ప్రజలు






నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట పురపాలక సంఘం నందు గత సంవత్సరం అక్టోబర్ మాసం లో 17వ వార్డు నందు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన నిధులు 80 లక్షల రూపాయల పనులు శంకుస్థాపన జరిగినప్పటికీ, అప్పటి ఎన్నికల నియమావళి వలన నిలిచిపోయాయని వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ తెలిపారు. మళ్ళీ ఇన్నాళ్ళకి పనులు పునః ప్రారంభం కావడం వల్ల వార్డులోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఈ సందర్భంగా 17 వ వార్డులో వ్యవసాయ మార్కెట్ రోడ్‌లో నూతనంగా ఏర్పడిన కాలనీ వాసులు మాట్లాడుతూ ఎంతోకాలంగా తమ గల్లీలో రోడ్డు లేకపోవడంతో వర్షాకాలంలో మరియు వివిధ సమయాల్లో మట్టి రోడ్లతో పలు ఇబ్బందులు పడినామని, గత సంవత్సరం పనులు ప్రారంభమై ఆగిపోవడంతో ఎంతో చింతించామని, ఇప్పటికైనా రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల ఆనందంగా ఉందని తెలియజేయారు. తమ వీధిలో నూతన విద్యుత్ లైన్లు గాని, వీధిలైట్లు గాని మరియు డ్రైన్ నిర్మాణం గానీ కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ వేయించారని, ఆయన హయాంలోనే రోడ్లు కూడా పూర్తి కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించాలి

### క్రీడలు మానసిక దృఢత్వానికి దోహదపడతాయి

### అడిషనల్ ఎస్పీ నాగేశ్వరావు





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల శ్రద్ధ చూపాలని అడిషనల్ ఎస్పీ నాగేశ్వరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్ జి ఎం క్రికెట్ అకాడమీ కుడ కుడ రోడ్డులో నిర్వహించిన నారాయణ ప్రీమియం లీగ్ నల్గొండ జోన్, ఎన్ పి ఎల్ జోన్ లెవెల్ క్రీడలు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసిక ఎదుగుదలను పెంపొందిస్తాయని క్రీడల ద్వారా శరీర, మానసిక దృఢత్వం పెంపొందించుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. నారాయణ స్కూలు ఇలాంటి క్రీడలు నిర్వహించడం చాల అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం రమణారెడ్డి, ఏజిఎం రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ లు పుష్పలత, నరేష్, హరిత, సైదులు, దివ్య, కోహిత తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో రెవిన్యూ ఉద్యోగులు నిరసన



నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 11:

దప్రజాభిప్రాయ భూ సేకరణ పై రైతులతో చర్చించేందుకు వెళ్లిన జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులపై రైతులు జరిపిన రాళ్ల దాడికి నిరసనగా సోమవారం నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ గుగులోత్ దేవా సింగ్ ,రెవిన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగులు మీడియాతో మాట్లాడారు. రైతులతో చర్చలు జరపడానికి వచ్చిన కలెక్టర్, రెవిన్యూ అధికారులు గో బ్యాక్ నినాదాలు చేయడం, వాహనాలపై రాళ్లతో దాడి చేయడం, రాళ్ల దాడిలో అధికారుల వాహనాల అద్దాలు ధ్వంసం చేయడం, సమంజసం కాదన్నారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు.

## ఇంటింటికి కరపత్రాలు పంపిణీ ప్రారంభం



### 16న కొండ లక్ష్మణ్ బాపూజీ కౌన్య విగ్రహం ఆవిష్కరణ



దేవరకొండ నీలగిరి వార్త

కీర్తిశేషులు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాబుజీ మాజీ మంత్రి వర్యుల కౌంస్య విగ్రహాన్ని స్థానిక చేనేత సహకార సంఘం భవనం ముందు ఈనెల 16 శనివారం ఆవిష్కరిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణ పద్మశాలి సంఘం సోమవారం ఇంటింటా కరపత్రాలను ప్రచారాన్ని పద్మశాలి కుల బాంధవులకు అందించి, ఆహ్వానించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు మాజీ మంత్రివర్యులు సహకార సంఘాల ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ మాజీ మంత్రివర్యుల విగ్రహావిష్కరణ స్థానిక దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభించినట్లు వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బంధువులతో పాటు బీసీ సంఘాల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య ,ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి రఘురాములు, ఏలే యాదయ్య, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు, మార్కండేయ స్వామి దేవాలయ గౌరవాధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు, పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి మునిని అంజన్, వనం శీను (వైభవ్) గాజుల వినయ్, పటాక్ శీను సాయి తదితరులు పాల్గొన్నారు.

## 16న కీర్తిశేషులు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ



### చేనేత సహకారం సంఘం ఎదురుగా విగ్రహం ఆవిష్కరణ

### కోదండ రామాలయంలో సభ

### సభా స్థలిని పరిశీలించిన పద్మశాలి సంఘం నాయకులు



దేవరకొండ నీలగిరి వార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి తెలంగాణ జాతిపిత దివంగత కీర్తిశేషులు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ కాంస్య విగ్రహ ఆవిష్కరణను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా ఈనెల 16న అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టినట్టు పద్మశాలి సంఘం నాయకులు తెలిపారు. సోమవారం స్థానిక కోదండ రామాలయంలో ఏర్పాటు చేసే సభాస్థలిని సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జాతి గర్వించదగిన గొప్ప బీసీ నాయకుడు కీర్తిశేషులు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆయనకు నివాళులు అర్పించిన వాళ్ళము అవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు శిరం దాసు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి రఘురాములు, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, శ్రీశైలం నిత్య అన్నదానం సభ్యులు ఏలే యాదయ్య, భక్త మార్కండేయ స్వామి దేవాలయం గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు, సీనియర్ న్యాయవాది బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు, భక్త మార్కండేయ స్వామి దేవాలయ కోశాధికారి చేరిపల్లి యల్లయ్య,మునిని అంజన్ గాజుల వినయ్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం అంతటికి బోనస్ అందించాలి

### - మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### - జూలకంటి రంగారెడ్డి



నీలగిరి వార్త /నవంబర్ 11 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

రైతులు పండించిన ధాన్యం అంతటికి బోనస్ అందించాలని, మద్దతు ధరతోపాటు బోనస్ అందించి రైతులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక నీపీఎం' కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి మాత్రమే బోనస్ ప్రకటించిందని అలా కాకుండా దొడ్డురకం ధాన్యానికి కూడా బోనస్ అందించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యం విక్రయించేందుకు అనేక నిబంధనలను పెట్టారని, ఆ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం అమ్ముకునే పరిస్థితిలో రైతులు లేరన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టడం, తూర్పారపట్టేం దుకు స్థలం, సమయం లేదని, మిల్లుల్లో నేరుగా పచ్చిధాన్యం తీసుకోవడం వల్ల మిల్లుల్లోనే ధాన్యం అమ్ముకుంటున్నారన్నారు.

మిల్లుల్లో అమ్మే ధాన్యాన్ని యూనిట్‌గా తీసుకోని అక్కడ ధాన్యం విక్రయించిన రైతులకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతేడాది వానాకాలం సీజన్‌లో రూ.2700 నుంచి రూ.3వేల వరకు ధర పెట్టారని ఇప్పుడు రూ.2150 నుంచి రూ.2200 వరకు కొనుగోలు చేయడం సరైందికాదన్నారు. నిబంధనలను సడలించి ధాన్యం అంతటికి మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మద్దతు ధర కల్పించే విషయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీశ్చంద్ర, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చల్లా లక్ష్మికాంత్ గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలో విటి రోడ్ లో నూతనంగా నిర్మాణం చేసిన చల్లా లక్ష్మికాంత్ గృహ ప్రవేశం కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి దంపతులు హాజరై చల్లా లక్ష్మికాంత్ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత జగదీష్ రెడ్డి దంపతులను చల్లా శృతి లక్ష్మికాంత్ దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు, పార్టీ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, మారిపెద్ది శ్రీనివాస్, మాజి జెడ్పిటిసి జీడి భిక్షం, ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా మహదేవ్, ఇమ్మడి సోమనర్సయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, తోట శ్యామ్ ప్రసాద్, రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మీ ప్రసాద్ దంపతులు, నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, బండారు రాజా, సయ్యద్ సలీం, పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ పలువురు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం శాశ్వత అన్నదానం కోసం విరాళాలు సేకరణ

### 25,116 రూపాయల చెక్కును అందించిన మద్దెల యాదగిరి వసంత



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం శాశ్వత అన్నదానం కోసం పట్టణానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి మద్దెల యాదగిరి వసంత లు సోమవారం భక్త మార్కండేయ స్వామి దేవాలయ గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ దేవాలయంలో నిత్య అన్నదానం కోసం దాతల నుండి విరాళాలు సేకరిస్తున్నామని తెలిపారు. శాశ్వత అన్నదానం కోసం విరాళాలు అందించిన యాదగిరి వసంత లను అభినందిస్తూ భక్త మార్కండేయ స్వామి దుర్గామాత ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో భక్త మార్కండేయ స్వామి దేవాలయ కోశాధికారి చేరిపల్లి యల్లయ్య, ట్రస్ట్ సభ్యులు గాజుల వినయ్, పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి మునిని అంజన్ తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డ్ సమగ్ర కుటుంబ సర్వేని సందర్శించిన మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ అలీ



నీలగిరి వార్త /నవంబర్ 11/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా మిర్యాలగూడలో మున్సిపల్ కమిషనర్ 19వ వార్డ్ లో సర్వేను పరిశీలించారు సర్వేకు ప్రతి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కమిషనర్ యూసుఫ్‌అలీ, ఎస్సై రమణ పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తే మిల్లులు సీజ్ చేస్తాం : కలెక్టర్ ఇలా త్రిపాటి



నీలగిరి వార్త /నవంబర్ 11 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర 2,320కన్నా తక్కువగా రైస్ మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేయవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు ఎవరైనా రైస్ మిల్లర్లు తక్కువ మద్దతు ధర కన్నా కొన్ని మోసం చేస్తే రైస్ మిల్లును సీజ్ చేస్తామని హెచ్చరించారు. మిల్లును సీజ్ చేయడంతో పాటు అన్ని రకాల లైసెన్సులు రద్దు చేస్తామన్నారు.

## యధాతధంగా పత్తి కొనుగోళ్లు

దేవరకొండ నీలగిరి వార్త

రైతుల సంక్షేమం ప్రాధాన్యతల దృష్ట్యా వ్యవసాయం మార్కెటింగ్ శాఖ సంచాలకుల ఆధ్వర్యంలో సిసిఐ సిఎండి ఆదేశాల మేరకు రాష్ట్ర కాటన్ జిన్నింగ్ మిల్లుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇతర సభ్యులతో మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సోమవారం సమావేశం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు భూమినేని రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో సీసీఐ ద్వారా కనీస మద్దతు ధరకు పత్తి కొనుగోలు పై జిన్నింగ్ మిల్లర్ల అభ్యంతరంగం చర్చించి పరిష్కరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు తదనంగునంగా రాష్ట్రంలో పత్తి మార్కెట్ మరియు సిసిఐ కొనుగోలు కేంద్రాల వద్ద యధాతథంగా కొనుగోలు జరుగుతాయని రైతులు ఆందోళన చెందాల్సినటువంటి అవసరం లేదని పేర్కొన్నారు వారి దగ్గర ఉన్న సిసిఐ కొనుగోలు కేంద్రాల వద్ద తమ పత్తిని పంటను నేరుగా అమ్ముకోవచ్చని వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

